శ్రీసిటీని సందర్శించిన 'టీవీఎస్' ఛైర్మన్ శ్యామ్‌శ్రీనివాసన్

శ్రీసిటీ(వరదయ్యపాళెం), న్యూస్‌టుడే: ఫెడరల్ బ్యాంక్ మాజీ ఎండీ, సీఈవో, టీవీఎస్ ఛైర్మన్ శ్యామ్ శ్రీనివాసన్ మంగళవారం శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ ఎండీ డా.రవీంద్రసన్నారెడ్డి ఆయనకు స్వాగతం పలికారు. శ్యామ్‌శ్రీనివాసన్ ఇక్కడి ఆహ్లాదకర పర్యావరణ వ్యవస్థ, సమగ్ర పారిశ్రామిక మౌలికసదుపాయాలు, పరిశ్రమలకు, వాణిజ్యానికి అనువైన పరిస్థితులపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం క్రియా యూనివర్శిటీని సందర్శించి విద్యార్థులు, అధ్యాపకులతో సమావేశమై చర్చావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా తాను రచించిన 'బెటర్ నెవర్ స్టాప్స్' అనే పుస్తకంలోని అంశాల ఆధారంగా విద్యార్థులతో తన అనుభవాలు పంచుకున్నారు. సవాళ్లు ఎదుర్కొనే స్థైర్యం, నైతికవిలువలు, వ్యక్తిగత సామర్థ్యం, నైపుణ్యత మెరుగుదల వంటి గుణాలతో సమాజంలో ప్రత్యేక గుర్తింపు సాధించినప్పుడే జీవితంలో ఉన్నతస్థాయికి చేరుకుంటామన్నారు. ఎండీ డా.రవీంద్రసన్నారెడ్డి మాట్లాడుతూ తనకు కళాశాల మిత్రుడు, సహచరుడైన శ్యామ్‌శ్రీనివాసన్ వ్యాపార అనుభవం, సమాజంపై ఆయనకు గల అవగాహన యువతకు మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. ఐఎఫ్ఎంఆర్ జీఎస్‌బీ డీన్ డా.రాజేష్‌చక్రవర్తి, కమ్యూనికేషన్స్ ఏరియా ఛైర్ డా.వసుప్రద శ్రీకృష్ణ పాల్గొన్నారు.


క్రియా యూనివర్శిటీ విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తున్న శ్యామ్‌శ్రీనివాసన్

ఉమ్మడి విద్యా పరిశోధనలకు ప్రాధాన్యం

ఏర్పేడు, న్యూస్‌టుడే: భారత్ - అమెరికా ఉమ్మడి విద్యాపరిశోధనలు పెంపొందించడమే లక్ష్యంగా తిరుపతి ఐఐటీ, అమెరికా కాన్సుల్ జనరల్ అడుగులు వేస్తున్నారు. హైదరాబాద్‌కి చెందిన ప్రతినిధి లారా విలియమ్స్ ఆధ్వర్యంలో ఏడుగురు సభ్యుల బృందం మంగళవారం తిరుపతి ఐఐటీని సందర్శించింది. అనంతరం డైరెక్టర్ సత్యనారాయణతో సమావేశమయ్యారు. భారత్, అమెరికా మధ్య కొనసాగుతున్న విద్యా భాగస్వామ్యం, ఆవిష్కరణలు, పరిశోధనలు, సాంకేతిక అభివృద్ధి తదితర అంశాలపై చర్చించారు. ఏఐ, ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానం, సెమీ కండక్టర్లు వంటి వ్యూహాత్మక రంగాల్లో ఇరుదేశాల సహకారానికి విస్తృత అవకాశాలున్నాయని పేర్కొన్నారు. అమెరికా విశ్వవిద్యాలయాలు, పరిశ్రమలతో కలిసి సంయుక్త పరిశోధనలు, విద్యార్థులు, అధ్యాపకుల మార్పిడిని ప్రోత్సహించే దిశగా చర్చలు జరిపారు. తర్వాత ఆ బృందం ఐఐటీలోని ప్రయోగశాలలు, పరిశోధన కేంద్రాలను పరిశీలించి మేకర్స్‌ల్యాబ్, టెక్నాలజీ ఇన్నోవేషన్ హబ్ గురించి తెలుసుకున్నారు. డీన్ సురేష్‌జైన్ పాల్గొన్నారు.


ఐఐటీ డైరెక్టర్ ఆచార్య సత్యనారాయణతో యూఎస్ కాన్సుల్ జనరల్ బృందం

మావటి ఆరోగ్య పర్యవేక్షణకు హైదరాబాద్ వైద్యులు

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: ఏనుగు దాడిలో గాయపడి స్విమ్స్ ఆర్ఐసీయూలో చికిత్స పొందుతున్న మావటి చంద్రశేఖర్ ఆరోగ్య పరిస్థితి విషమంగానే ఉంది. తితిదే ఈవో రవిచంద్ర మంగళవారం మావటిని పరామర్శించారు. అనంతరం స్విమ్స్ సంచాలకులు డా.గుదారు జగదీష్, అపోలో సీనియర్ సీటీ సర్జన్ డాక్టర్.అజయ్ నరసింహన్‌తో చర్చించారు. కాలేయం నుంచి రక్తస్రావం కొంత తగ్గినట్లు వైద్యులు తెలిపారు. రెండురోజుల కిందట వచ్చిన డా.అజయ్ నరసింహన్ చెన్నైకి తిరుగు ప్రయాణం కావడంతో ఆయన స్థానంలో చెన్నై అపో వైద్యులు ఇద్దరు, హైదరాబాద్ నుంచి సీనియర్ క్రిటికల్ కేర్ స్పెషలిస్టు డా.రాజ్‌కుమార్ వచ్చారు. రక్తపోటు, పల్స్ నియంత్రణతోపాటు గుండె, కాలేయం, మూత్రపిండాల పనితీరును స్విమ్స్ వైద్యులు డా.రామ్, డా.వెంకటరామిరెడ్డి, ఇతర విభాగాల వైద్యులతో కలిసి పరిశీలించనున్నారు.

నేటి నుంచి ఒప్పంద అధ్యాపకుల ధ్రువపత్రాల తనిఖీ

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో కాంట్రాక్టు లెక్చరర్లుగా పనిచేస్తున్న వారి విద్యార్హతల ధ్రువపత్రాలపై అధికారులు దృష్టి సారించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 67 కళాశాలల్లో విధులు నిర్వహిస్తున్న 503 మంది అధ్యాపకుల డిగ్రీ, పీజీ తదితర విద్యార్హతలకు సంబంధించిన ధ్రువపత్రాలను బుధవారం నుంచి ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లు పరిశీలించనున్నారు. భవిష్యత్తులో కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేసే ప్రక్రియలో భాగంగా ఈ తనిఖీలు చేపడుతున్నట్లు తెలుస్తోంది. అనర్హులు, నకిలీ ధ్రువపత్రాలతో చేరినవారు ఉండకూడదనే ఉద్దేశంతోనే ఈ ప్రక్రియ చేపడుతున్నట్లు సమాచారం.

इंडियन बैंक Indian Bank

ఇండియన్ బ్యాంక్ | మంగళం బ్రాంచ్

ప్లాట్ నెం.6, గరుడాద్రి నగర్, కరకంబాడి రోడ్డు, తిమ్మినాయుడుపాళెం, తిరుపతి

స్థిరాస్తులు విక్రయమునకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 6(2) & 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా "ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)"లకు నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డు క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ఛార్జీ చేసిన దిగువ తెలిపిన స్థిరాస్తులను **ఇండియన్ బ్యాంక్, మంగళం శాఖ** (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే **భౌతిక స్వాధీనం** చేసుకున్న సదరు స్థిరాస్తులను **"ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది"** ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా **తేది.28-10-2026 న** ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించటమైనది. **05.10.2026 నాటికి చెల్లించవలసిన మొత్తం రూ.1,69,87,514/-** (ఒక కోటి అరవై తొమ్మిది లక్షల ఎనభై ఏడు వేల ఐదు వందల పద్నాలుగు రూపాయలు మాత్రమే) ఈ మొత్తంపై **06.10.2026** నుండి తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు & వ్యయాలు అదనంగా వర్తిస్తాయి.

ఋణగ్రహీత: 1.మెస్సర్స్ హర్ష ట్రేడర్స్, డోర్ నెం.1-2-273&1-3-279, ప్రకాశం రోడ్, తిరుపతి-517501. **2. శ్రీ పడిగ వీరాంజనేయులు, తండ్రి:** పి.పాలేటి, 6/7, యడపల్లి, బొట్లచెరువు, కడప-516269. **3. శ్రీమతి పడిగ కవిత, భర్త:** పడిగ వీరాంజనేయులు, కురపల్లె, యండపల్లె, రాయచోటి, కడప-516269.

తాకట్టు పెట్టిన ఆస్తుల వివరాలు: 1వ ఐటమ్: తిరుపతి జిల్లా, తిరుపతి సబ్-జిల్లా, తిరుపతి అర్బన్ మండలం, తిరుపతి పట్టణం, నెం.29 తిరుపతి గ్రామ ఖాతాలో, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ వార్డు నెం.1, ప్రకాశం రోడ్ కమర్షియల్ ఏరియా టౌన్ సర్వే నెం.1406, 1409, మునిసిపల్ అసెస్‌మెంట్ నెం.1012004881, డోర్ నెం.1-2-273 స్థలంలో నిర్మించిన RCC గది, మరియు మునిసిపల్ అసెస్‌మెంట్ నెం.1012004881, డోర్ నెం.1-3-279.
హద్దులు: తూర్పు: వెంకటమునీ ఇల్లు, **పడమర:** ఎస్.జిలానీ ఇల్లు, **ఉత్తరం:** కె.మహబూబ్ బాషా, ఎం.ఎస్.మహమ్మద్ అలీ ఆస్తి, **దక్షిణం:** ప్రకాశం రోడ్ & ఎస్.ఎం.షరీఫ్ షాపు. **స్థలం కొలతలు:** తూర్పు-పడమర దక్షిణ వైపు: 41అ. లేదా 12.505 మీ., తూర్పు-పడమర ఉత్తర వైపు: 42అ.లేదా 12.81 మీ., ఉత్తర-దక్షిణ తూర్పు వైపు: 28అ. లేదా 8.540మీ. ఉత్తర-దక్షిణ పడమర వైపు: 29.6అడుగులు లేదా 8.997 మీటర్లు. **విస్తీర్ణం** 1193.125చ.అ. లేదా 132.56చ.గ. ఈ స్థలంలో 1193.125చ.అ. విస్తీర్ణంలో నిర్మించిన RCC కమర్షియల్ గదులు 3, వాటికి సంబంధించిన తలుపులు, డోర్ ఫ్రేములు, వెంటిలేషన్లు, అల్మారాలు, విద్యుత్ వైరింగ్, విద్యుత్ సర్వీస్, పై అంతస్తుకు మెట్లు, ఈజ్‌మెంట్ హక్కులు మొదలైనవి, అలాగే అక్కడ ఉన్న అన్ని ఫిక్చర్లు మరియు ఫిట్టింగులతో సహా.
2వ ఐటమ్: తిరుపతి జిల్లా, తిరుపతి సబ్-జిల్లా, తిరుపతి అర్బన్ మండలం, తిరుపతి పట్టణం, నెం.29 తిరుపతి గ్రామ ఖాతాలో, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ వార్డు నెం.1, పెద్దపేర్ల చావిడి ప్రాంతం, టౌన్ సర్వే నెం.1409లో గల స్థలంలో నిర్మించిన RCC గది, డోర్ నెం.1-3-279. **హద్దులు: తూర్పు:** కె. మహబూబ్ బాషా, ఎం.ఎస్. మహమ్మద్ అలీ ఆస్తి. **పడమర:** మునిసిపల్ సందు, **ఉత్తరం:** ఎస్.మస్తాన్,ఎస్.సాదిక్ బాషా ఇల్లు, **దక్షిణం:**ఎస్.జిలానీ, ఎస్.ఖలీల్ గారి ఇల్లు. **స్థలం కొలతలు:** తూర్పు-పడమర: 29 అ. లేదా 8.839 మీ., ఉత్తర-దక్షిణం: 29 అ.లేదా 8.839మీ., **విస్తీర్ణం** 841 చ॥అ॥ లేదా 93.44 చ॥గ॥, అందులో 477చ॥అ॥ లేదా 53 చదరపు గజాల స్థలం.
3వ ఐటమ్: తిరుపతి జిల్లా, తిరుపతి సబ్-జిల్లా, తిరుపతి అర్బన్ మండలం, తిరుపతి పట్టణం, నెం.29 తిరుపతి గ్రామ ఖాతాలో, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ వార్డు నెం.1, ప్రకాశం రోడ్ కమర్షియల్ ఏరియా, టౌన్ సర్వే నెం.1405లో స్థలంలో నిర్మించిన RCC గది, డోర్ నెం.1-2-272/బి, అసెస్‌మెంట్ నెం.1012004880.
హద్దులు: తూర్పు: వెంకటమునీ శెట్టి గారి ఇల్లు, **పడమర:** జిలానీ గారి ఆస్తి మరియు 1 అడుగు వెడల్పు సందు, **ఉత్తరం:** 2వ ఐటమ్ ఆస్తి, **దక్షిణం:** ప్రకాశం రోడ్. **స్థలం కొలతలు:** తూర్పు-పడమర ఉత్తర వైపు: 9½అ.లేదా 2.897మీ., ఉత్తర-దక్షిణ తూర్పు వైపు: 5½అ.లేదా 1.601 మీ., ఉత్తర-దక్షిణ పడమర వైపు: 6¼అ.లేదా 1.906మీ., స్థల విస్తీర్ణం 54.62 చ.అ. లేదా 6.06చ.గ. **విస్తీర్ణం** 1203.62 చదరపు అడుగులు లేదా 133.73 చదరపు గజాలు. ఇందులో 1203.62 చదరపు అడుగుల RCC షాపులు, 54.62 చదరపు అడుగుల RCC మొదటి అంతస్తు షాపులు మరియు 54.62 చదరపు అడుగుల RCC రెండవ అంతస్తు షాపులు, వాటికి సంబంధించిన అన్ని తలుపులు, డోర్ ఫ్రేములు, వెంటిలేషన్లు, అల్మారాలు, విద్యుత్ వైరింగ్, విద్యుత్ సర్వీస్, పై అంతస్తుకు మెట్లు, ఈజ్‌మెంట్ హక్కులు మొదలైనవి, అలాగే అక్కడ ఉన్న అన్ని ఫిక్చర్లు మరియు ఫిట్టింగులతో సహా.

రిజర్వు ధర: రూ.2,09,00,000/-, ధరావతు: రూ.20,90,000/-, బిడ్ పెంపుదల: రూ.1,00,000/-, ఆస్తి ఐడి. IDIB7561005908

పై ఆస్తులపై ఋణభారాలు : **లేవు**

ఇ-వేలం తేది మరియు సమయం : 28-10-2026, ఉ॥ 11 గం॥ల నుండి మ॥ 04.00 గం॥ల వరకు

బిడ్డర్లు ఆన్ లైన్ బిడ్‌లో పాల్గొనడానికి మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ **PSB Alliance Pvt Ltd** వారి వెబ్‌సైట్ **https://baanknet.com** ను సందర్శించగలరు. సాంకేతిక సహాయం కొరకు ఫోన్:8291220220. రిజిస్ట్రేషన్ స్టేటస్ మరియు **EMD** స్టేటస్ కొరకు **support.baanknet@psballiance.com** కు ఈ-మెయిల్ చేయగలరు. ఆస్తి వివరాలు, ప్రాపర్టీ ఫోటోగ్రాఫ్, వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి **https://baanknet.com** ను సందర్శించగలరు. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణల కోసం దయచేసి హెల్ప్ డెస్క్ నెంబరు: 82912 20220 ను సంప్రదించండి.
https://baanknet.com నందు ఆస్తి కోసం చూస్తున్నప్పుడు పైన ఆస్తి ఐడి నెం.ను ఉపయోగించాలని బిడ్డర్లకు సూచించబడింది.

తేది : 06.10.2026, ప్రదేశం: తిరుపతి సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

పోషకలోపం.. గుర్తిస్తే లాభం..!

✤ నవచేతన యాప్‌తో సమస్యలు వెలుగులోకి ✤ తల్లిదండ్రుల ప్రాముఖ్యత అవసరమే..?

'పుట్టిన బిడ్డ నుంచే పోషకాహారంతో ఆరోగ్య సమస్యలకు స్వస్తి పలికి ఆరోగ్యవంతమైన జీవితానికి పునాదులు వేయడానికి ప్రభుత్వం సంకల్పించింది. అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఆరేళ్ల లోపు పిల్లలకు అంగన్‌వాడీల్లో నవచేతన యాప్ ద్వారా ఐదు రకాల లోపాలు గుర్తించారు. ఇబ్బందులున్న వారిని వైద్యశాఖకు అప్పగించిన పిల్లల ఆరోగ్య సమస్యలకు చెక్ పెట్టనున్నారు. అయితే పోషకలోపం ఉన్న పిల్లలకు ఆదిలోనే గుర్తించి పరిష్కరిస్తే వారి జీవితం ప్రశాంతంగా సాగేలా చర్యలు తీసుకుంటున్నా ఆదిశగా కూడా తల్లిదండ్రులు నుంచి సహకారం అందించాలని అధికారులు కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, నారాయణవనం, కేవీబీపురం

✦ పిచ్చాటూరు సీడీపీవో పరిధిలోని మూడు మండలాల్లో 41 మంది విద్యార్థులు శారీరక, మానసిక, మేధోభివృద్ధికి సంబంధించిన ఆరోగ్య సమస్యలున్నట్లు నవచేతన యాప్ ద్వారా గుర్తించారు. వీరికి వైద్యసిబ్బందిచే వైద్యపరీక్షలు నిర్వహించడమే కాకుండా వారికి కావాల్సిన పోషకాహారం అందేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

తొలి మూడేళ్లలోనే కీలకం

శారీరక, మానసిక, బుద్ధిమాంద్యం కలిగిన చిన్నారులపై తొలి మూడేళ్లలోనే ప్రత్యేక శ్రద్ధ అవసరమని అధికారులు అంటున్నారు. వయసుకు తగిన ఎత్తు, ఎత్తుకు తగ్గ బరువు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని చిన్నారుల ఎదుగుదలను అంచనా వేస్తున్నారు. లోపాలున్న చిన్నారులకు అదనపుపోషకాహారం అందించాలి. కుటుంబాలకు సమతుల ఆహారంపై అవగాహన కల్పించాల్సి ఉంది.

బాల్యం బలహీనమవుతోంది

ఎదుగుదల దశలోనే పోషకాహార లోపం చిన్నారుల ఆరోగ్యంపై ప్రభావం చూపుతోంది. చిన్నారుల్లో ఎత్తు, బరువు, వయసుకు తగ్గ ఎదుగుదల లేకపోవడాన్ని గుర్తించారు. జిల్లాలో 2,549 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా 86,023 మంది విద్యార్థులు ఉన్నారు. వీరిలో ఆగస్టు నెల వరకు 85,666 మంది చిన్నారుల ఎత్తు, బరువును పరిశీలించగా 2,484 మందిలో పోషకాహార లోపం ఉన్నట్లు గుర్తించారు. వీరిలో 659 మంది తీవ్ర లోపంతో, 1,825 మంది మధ్యస్థ లోపంతో ఉన్నట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి.


నారాయణవనంలో చిన్నారి ఎత్తు కొలుస్తున్న అంగన్‌వాడీ కార్యకర్త

ఇంటివద్ద శ్రద్ధ అవసరం

అంగన్‌వాడీల్లో అందించే అదనపు పోషకాహారంతో పాటు ఇంటి వద్ద చిన్నారులకు సమతుల ఆహారం అందించాలి. తక్కువ బరువుతో పుట్టడం, ఇంటివద్ద సరైన పోషకాహారం అందకపోవడం, ఆహారపు అలవాట్లు వంటి అంశాలు పిల్లల ఎదుగుదలపై ప్రభావం చూపుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. అలాగే మేనరిక, బాల్య వివాహాలు వంటి సామాజిక అంశాలపై కుటుంబాల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది.

పిల్లల పట్ల ప్రత్యేక చొరవ

చిన్నారులకు సమతుల ఆహారం అందించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. బాలామృతం, పప్పుదినుసులు, గుడ్లు అందిస్తున్నాం. పిల్లలకు ప్రతి వారం తూకం వేసి ఆరోగ్య పరిస్థితి అంచనా వేస్తాం. సర్వజన ఆసుపత్రిలో పోషకాహార లోపంతో బాధపడుతున్న చిన్నారుల కోసం ప్రత్యేకంగా ఎంఆర్‌సీ కేంద్రం ఏర్పాటు చేశాం.

-వసంతబాయి, ఐసీడీఎస్ పీడీ

విధులు బహిష్కరించిన ఒప్పంద నర్సులు


శిబిరంలో నిరసన తెలుపుతున్న ఒప్పంద నర్సులు

తిరుపతి (వైద్యవిభాగం), న్యూస్‌టుడే: జిల్లాలోని ఒప్పంద ప్రాతిపదికన విధులు నిర్వహిస్తున్న నర్సులు మంగళవారం విధులు బహిష్కరించారు. రుయా అత్యవసర విభాగం మూడు షిఫ్టుల్లో 70 మంది మాత్రమే విధులకు హాజరయ్యారు. మిగిలిన 276 మంది రుయా ప్రధాన భవనం వద్ద ప్రత్యేక శిబిరంలో నిరసనకు దిగారు. గత 16 ఏళ్లుగా ఒప్పంద ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్న నర్సుల సేవలను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు వ్యవస్థను రద్దుచేసి రెగ్యులర్ నియామకాలు చేపట్టాలని కోరారు.

నేడు టోకెన్ల జారీ నిలిపివేత

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: తిరుమల శ్రీవారి దర్శనానికి సంబంధించి తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద గురువారం దర్శనానికి సంబంధించి బుధవారం టోకెన్లు జారీ చేయడం లేదు. శుక్రవారం దర్శనానికి సంబంధించి గురువారం టోకెన్లు యథావిధిగా జారీ చేయనున్నారు. బుధవారం దర్శనాలకుగాను సోమవారం అర్ధరాత్రి అనంతరం పదివేల సమయ నిర్దేశ ఎస్ఎస్‌డీ టోకెన్లు జారీ చేశారు. శ్రీవారి మెట్టు మార్గంలో వెళ్లే భక్తులకు మరో రెండువేల టోకెన్లు జారీ చేశారు.

మారువేషాల్లో వెళ్లి.. అధిక ఛార్జీలపై కొరడా

తిరుపతి(నేరవార్తలు), తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ప్రయాణికుల భద్రత.. సురక్షిత ప్రజా రవాణా లక్ష్యంగా పోలీసు, రవాణా శాఖలు ప్రత్యేక తనిఖీలు చేపట్టాయి. మంగళవారం ఉదయం మారువేషాల్లో వెళ్లి రైల్వేస్టేషన్, ఆర్టీసీ బస్టాండు ప్రాంతాల్లో ఆటో రిక్షాలు, సుమోలు, జీపులు నిర్దేశిత గమ్యస్థానాలకు వెళ్లేందుకు ఎంత వసూలు చేస్తున్నారో గమనించారు. అధిక ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు గుర్తించిన 13 ఆటోలు, మూడు సుమోలు, 2 జీపులపై కేసులు నమోదు చేశారు. వాటిని స్వాధీనం చేసుకుని రూ.లక్ష జరిమానా విధించారు. ఎంవీఐలు శ్రీనివాసరావు, మోహన్‌కుమార్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు భాస్కర్ నాయక్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. తిరుమలలో 125 వాహనాలను తనిఖీ చేసి 21 వాహనాలకు రూ.1,82,000 జరిమానా విధించారు. ట్రాఫిక్ సీఐ హరిప్రసాద్, ఏఎంవీఐ ప్రసాద్‌వర్మ, సిబ్బంది పాల్గొన్నారు.

పారా మెడికల్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి (వైద్యవిభాగం), న్యూస్‌టుడే: ఎస్వీ వైద్య కళాశాలలో రెండేళ్ల పారా మెడికల్ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ డా.రవిప్రభు తెలిపారు. 60 సీట్లు అందుబాటులో ఉన్నాయని, తిరుపతి, చిత్తూరు, నెల్లూరు జిల్లాల్లో ఇంటర్ బైపీసీ, ఎంపీసీ ఉత్తీర్ణులైన విద్యార్థులు అర్హులన్నారు. వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు డౌన్‌లోడ్ చేసుకుని ఈనెల 14వ తేదీ సాయంత్రంలోపు దరఖాస్తులు అందజేయాలని, వివరాలకు 09440 879943 నంబరును సంప్రదించాలని కోరారు.

అనధికార గృహాలపై ఇంటింటా సర్వే

తిరుపతి (కలెక్టరేట్), న్యూస్‌టుడే: తిరుపతి నగరం, తిరుపతి గ్రామీణ పరిధిలో అనధికార, అనుమతిలేని గృహాల క్రమబద్ధీకరణకు జిల్లా యంత్రాంగం సమగ్ర సర్వే చేపట్టిందని కలెక్టర్ వెంకటేశ్వర్ తెలిపారు. ఇందులో భాగంగా మంగళవారం మంగళం ప్రాంతంలో ఉప తహసీల్దార్ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు ఇంటింటికీ వెళ్లి గృహయజమానుల వివరాలు, పత్రాలు, రెవెన్యూ రికార్డులు, భూమి స్వభావం, నివాసానికి సంబంధించిన ఆధారాలను పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనలు, అర్హతలను పరిశీలించి అర్హులైన కుటుంబాలకు చట్టబద్ధమైన హక్కులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు, స్థానిక ప్రజాప్రతినిధుల ప్రత్యేక చొరవతో ఈ సర్వేను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతంలో ప్రభుత్వ పథకాల ద్వారా ప్రయోజనం పొందని అర్హులకు ఈసారి న్యాయం జరిగేలా సర్వే నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అధికారులు ఇళ్లకు వచ్చినప్పుడు అవసరమైన పత్రాలు, ధ్రువీకరణలను అందుబాటులో ఉంచి సహకరించాలని కలెక్టర్ ప్రజలను కోరారు.


మంగళం ప్రాంతంలో అనధికార గృహాల వివరాలు సేకరిస్తున్న రెవెన్యూ అధికారులు

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని పలువురు ప్రముఖులు మంగళవారం దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్‌లో శ్రీవారి మూలమూర్తిని ఆస్ట్రేలియా కౌన్సిల్ జనరల్ లారా విలియమ్స్, రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్, తమిళనాడు సీఎం విజయ్ తల్లి శోభా చంద్రశేఖర్, సినీనటి దివ్యభారతి, సినీ నిర్మాత సుధాకర్ చెరుకూరి, మాజీ మంత్రి పేర్నినాని దర్శించుకున్నారు.


ఆస్ట్రేలియా కౌన్సిల్ జనరల్ లారా విలియమ్స్ ❖ సినీనటి దివ్యభారతి ❖ సినీ నిర్మాత సుధాకర్ చెరుకూరి

తితిదే ఉద్యోగుల ఈ-ఎస్ఆర్‌ల ఆధునికీకరణపై ఈవో సమీక్ష

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: తితిదేలో శాశ్వత ఉద్యోగుల వివరాలు ఒకే డిజిటల్ వేదికపై అందుబాటులో ఉండటంతో పరిపాలనా ప్రక్రియ మరింత పారదర్శకంగా, వేగంగా సాగుతుందని ఉన్నతాధికారులు పేర్కొన్నారు. సర్వీసు వివరాలను మరింత సమగ్రంగా, సులభంగా అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ఎలక్ట్రానిక్ సర్వీస్ రిజిస్టర్ (ఈఎస్ఆర్) ఆధునికీకరించడంపై తితిదే ఈవో ముద్దాడ రవిచంద్ర దృష్టి సారించారు. మంగళవారం స్థానిక పద్మావతి అతిథిగృహంలో సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం తితిదేలో ఉద్యోగుల సర్వీసు వివరాలకు సంబంధించి నూతన ప్రక్రియ అమల్లో ఉన్నప్పటికీ.. రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా మరింత సమగ్రంగా తీర్చిదిద్దాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక ప్రతినిధి పాల్గొని పలు అంశాలను వివరించారు. ఉద్యోగి వివరాలను నమోదు చేయగానే ఎప్పుడు విధుల్లో చేరారు, పొందిన ఉద్యోగోన్నతులు, సర్వీసులో ఎదుర్కొన్న ముఖ్యమైన అంశాలు, విద్యార్హతలు తదితర సమాచారం వెంటనే తెలుసుకునేలా రూపొందించాలని సూచించారు.

పార్కిన్సన్స్ బాధితుడికి ఖరీదైన శస్త్రచికిత్స

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: పార్కిన్సన్స్ రోగికి రూ.పది లక్షల విలువైన శస్త్రచికిత్స ఉచితంగా నిర్వహించినట్లు స్విమ్స్ సంచాలకులు డా.గుదారు జగదీష్ తెలిపారు. బాలాయపల్లికి చెందిన వ్యక్తి (61) ఎనిమిదేళ్లుగా పార్కిన్సన్స్ వ్యాధితో బాధపడుతూ స్విమ్స్ న్యూరో సర్జరీ వైద్యులను ఆశ్రయించారన్నారు. రోగి పరిస్థితిని అంచనా వేసి డీప్ బ్రెయిన్ స్టిమ్యులేషన్ (డీబీఎస్) శస్త్రచికిత్స అవసరమని గుర్తించి గతనెల 30వ తేదీన విజయవంతంగా నిర్వహించామన్నారు. ప్రాణదాన పథకం కింద రూ.5 లక్షలు, సీఎం సహాయనిధి నుంచి రూ.5 లక్షలు ఆర్థిక సాయం అందినట్లు తెలిపారు.

ఆర్టీసీ కండక్టర్ ప్రేమాయణం


✦ అనంతరం రూ.20 లక్షల నగదు, బంగారం తీసుకున్నట్లు..

✦ మంత్రి రాంప్రసాద్‌రెడ్డికి ఫిర్యాదు చేసిన మహిళ

తిరుపతి (ఆర్టీసీ), న్యూస్‌టుడే: బస్సులో పరిచయమైన ఓ మహిళను ఆర్టీసీ కండక్టర్ ప్రేమ పేరుతో మోసం చేసిన ఘటన వెలుగుచూసింది. చంద్రగిరి మండలంలోని ఓ గ్రామానికి చెందిన మహిళ చంద్రగిరి నుంచి తిరుపతికి ప్రతిరోజూ బస్సులో ప్రయాణించేది. ఈ క్రమంలో వి.సుబ్రహ్మణ్యం అనే కండక్టర్‌తో పరిచయం ఏర్పడింది. ఈ క్రమంలో అతను ప్రేమిస్తున్నట్లు నమ్మించి అనంతరం వివిధ దశల్లో రూ.20 లక్షల వరకు నగదు, బంగారం తీసుకున్నట్లు బాధితురాలు ఆరోపించారు. నగదు తిరిగి ఇవ్వమంటే ఇబ్బందులకు గురిచేస్తున్నాడంటూ బాధితురాలు మంగళవారం రాష్ట్ర రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఫోన్‌పే లావాదేవీల వివరాలు, ఫోన్‌కాల్స్ మెసేజ్‌లు, బంగారం కొనుగోలుకు సంబంధించిన బిల్లులు, ఇతర ఆధారాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మంత్రి జిల్లా ప్రజారవాణాధికారి శ్రీనివాసరావుతో మాట్లాడారు. ఆరోపణలపై సమగ్రంగా విచారణ జరిపించి కండక్టర్‌పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కండక్టర్ వి.సుబ్రహ్మణ్యం గతనెల ఆగస్టు నుంచి అనారోగ్య సెలవులో ఉన్నారని, ఆరోపణలు నిర్ధారణ అయితే బాధితురాలి ఫిర్యాదు, పోలీసుల ఎఫ్ఐఆర్ మేరకు చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

లారీని ఢీకొన్న కారు.. హెడ్‌కానిస్టేబుల్ మృతి

డక్కిలి, న్యూస్‌టుడే: వెంకటగిరి-రాపూరు జాతీయ రహదారిలో డక్కిలి మండలం సంగనపల్లి వద్ద ఆగి ఉన్న లారీని వెనుకవైపు నుంచి కారు ఢీ కొనడంతో వెంకటగిరి పోలీసు బెటాలియన్ హెడ్ కానిస్టేబుల్ **జి. ప్రసన్నకుమార్**(56) మృతి చెందాడు. మంగళవారం సాయంత్రం నెల్లూరు నుంచి వెంకటగిరి వైపు కారులో వస్తుండగా ఈ ఘటన చోటు చేసుకున్నట్లు ఎస్సై బ్రహ్మనాయుడు తెలిపారు. ప్రసన్నకుమార్ కుటుంబం నాయుడుపేటలో నివాసం ఉంటున్నారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. బెటాలియన్‌లో పనిచేసే ఓ ఆర్ఎస్సై తల్లి మృతి చెందడంతో నెల్లూరులోని అతనిని ఇంటివద్ద వదిలి తిరుగు ప్రయాణంలో ఈ ఘటన చోటు చేసుకుంది. మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించారు.



తితిదే విజిలెన్స్‌లోకి 43 మంది మాజీ సైనికులు

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: తితిదే విజిలెన్స్ విభాగాన్ని మరింత బలోపేతం చేసేందుకు 43 మంది మాజీ సైనికులు బుధవారం నుంచి విధుల్లో చేరనున్నారు. గతంలో పాలకమండలి తీసుకున్న నిర్ణయం మేరకు విజిలెన్స్ విభాగంలో 700 మంది సిబ్బందిని నియమించాలని నిర్ణయించారు. తొలివిడతలో రెండు మసాల కిందట 430 మంది విధుల్లో చేరారు. ప్రస్తుతం మరో 43 మంది ఎంపికయ్యారు. వీరికి భక్తుల భద్రత, తిరుమలలోని కీలక ప్రాంతాల రక్షణ, భద్రతా విధానాలు, అత్యవసర పరిస్థితుల్లో వ్యవహరించే తీరుపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు.

సమాజ ఆరోగ్యంలో అంగన్‌వాడీలు కీలకం

తిరుపతి (గ్రామీణం) న్యూస్‌టుడే: ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడంలో అంగన్‌వాడీ కేంద్రాల పాత్ర ఎంతో కీలకమని మహిళాభివృద్ధి శిశుసంక్షేమ శాఖ పీడీ వసంతబాయి పేర్కొన్నారు. పోషణ మాసోత్సవాల్లో భాగంగా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మన అంగన్‌వాడీ మన బాధ్యత నినాదంతో మంగళవారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, ఆరేళ్లలోపు పిల్లల్లో పోషకాహార లోపాన్ని నివారించడంలో కేంద్రాలు ఎంతో దోహదపడుతున్నాయని తెలిపారు. కాలానికి అనుగుణంగా స్థానికంగా లభించే చిరుధాన్యాలు, తక్కువ ఖర్చుతో కూడిన పౌష్టికాహారం తీసుకోవడంపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. పిల్లల మెదడు వికాసానికి తొలి వెయ్యి రోజుల ప్రాముఖ్యతను వివరించారు. డా.శాంతకుమారి, టాటాట్రస్ట్ ప్రతినిధి అమరావతి అవగాహన కల్పించారు. డా.వాసంతి, సీడీపీవోలు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న శాంతకుమారి. చిత్రంలో పీడీ వసంతబాయి

ఆగమోక్తంగా వరుణ పూజలు

✦ మృత్యుంజయ శివలింగానికి అభిషేకాలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా వరుణుడి కరుణ కోసం శ్రీకాళహస్తీశ్వరాలయంలో విశేష పూజలు నిర్వహించారు. దేవాదాయ శాఖ అధికారుల సూచనలతో మంగళవారం ఆలయంలోని శ్రీమృత్యుంజయ స్వామి సన్నిధి వద్ద వరుణ మంత్ర జప పారాయణాన్ని ఆగమోక్తంగా జరిపారు. యాగ కలశాన్ని ఏర్పాటు చేశక ఆలయ అభిషేక గురుకుల్ రాజేష్ నేతృత్వంలో పూజాది క్రతువులు చేపట్టారు. వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య శ్రీమృత్యుంజయ శివలింగానికి అభిషేకాలు జరిపారు. ఆఖరున యాగ కలశంలోని పవిత్ర జలంతో అభిషేకాలు జరిపి ధూపదీప నివేదనలు సమర్పించారు. ఆలయ ఈవో వెంకటేశులు, ట్రస్టుబోర్డు సభ్యులు గుర్రప్పశెట్టి, ఆలయ ప్రధాన అర్చకులు సంబంధం, కరుణ, అధికారులు విద్యాసాగర్‌రెడ్డి, నాగభూషణం, హరియాదవ్ పాల్గొన్నారు.


శ్రీమృత్యుంజయ స్వామి సన్నిధి వద్ద వరుణ మంత్ర జప పారాయణ సంకల్ప పూజల్లో అధికారులు, ట్రస్టుబోర్డు సభ్యులు

దళారుల దర్శనాలపై విజిలెన్స్ జల్లెడ

తిరుచానూరు, న్యూస్‌టుడే: శ్రీపద్మావతి అమ్మవారి ఆలయ పరిసర ప్రాంతాల్లో నిత్యం తిష్టవేసి భక్తులను దోచుకుంటున్న దళారీలను గుర్తించేందుకు విజిలెన్స్ విభాగం రంగంలోకి దిగింది. తితిదే ఉన్నతాధికారులు దళారులను గుర్తించే బాధ్యతలను విజిలెన్స్ వింగ్‌కు అప్పగించారు. మంగళవారం ఏడుగురు సిబ్బంది ఆలయ పరిసర ప్రాంతాలను జల్లెడపట్టారు. సీసీకెమెరాల రికార్డులను, సేవాటికెట్ల దరఖాస్తులను పరిశీలిస్తున్నారు. 'ఒక్కో దళారీ ఎవరెవరి పేరుతో వీఐపీ బ్రేక్ లెటర్లు పెట్టారు, ప్రొటోకాల్ పేరుతో టిక్కెట్లు పొందినవారు ఎవరెవరిని తీసుకెళ్లారు.. తిరుప్పావై, అభిషేకం సేవాటికెట్లు వారాల్లో ఎన్ని పొందారు, కుంకుమార్చన సేవా టికెట్లను ముందుగా కొనుగోలు చేసి భక్తులకు ఎలా విక్రయించారన్న' కోణంలో విచారణ చేస్తున్నారు. ఇప్పటికే కొందరిని గుర్తించిన సిబ్బంది ఈ సమాచారాన్ని ఉన్నతాధికారులకు చేరవేశారు.

సిబ్బందిపై ప్రమేయంపైనా విచారణ : ఆలయం వద్ద విజిలెన్స్ వింగ్ తరఫున పనిచేస్తున్న ఇద్దరు సిబ్బంది ఆలయం వద్ద జరిగే ప్రతి విషయాన్ని ఉన్నతాధికారులకు చేరవేయాల్సి ఉండగా... వారు ఉద్దేశపూర్వకంగానే ఎటువంటి సమాచారం ఇవ్వకుండా జాగ్రత్త పడుతున్నట్లు గుర్తించారు. కొన్నేళ్లుగా ఇక్కడ పనిచేస్తుండటం, దళారులతో పరిచయం ఉండటంతో లోపాయికారిగా వ్యవహరించినట్లు అనుమానిస్తున్నారు. సుదీర్ఘకాలం తిష్టవేసిన సిబ్బందిని బదిలీ చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. వరుసగా 'ఈనాడు'లో వస్తున్న కథనాలతో దళారులు ఆలయంవైపు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం. ఆలయ అధికారులు ప్రొటోకాల్ దర్శనాల విషయంలో నిబంధనల మేరకు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఆలయం ముందున్న టిక్కెట్ కౌంటర్ నుంచి భక్తులు మినహా ఇతరులు టిక్కెట్లు పొందే అవకాశం లేకుండా కఠిన చర్యలు చేపట్టారు. ఆలయ అధికారుల సమాచారం లేకుండా టికెట్లు జారీ చేయరాదంటూ సిబ్బందికి సూచనలు జారీ చేశారు.

గూగుల్ స్కాలర్స్‌లో ఎస్వీయూ శాస్త్రవేత్తలకు ఉత్తమ స్థానం

తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే: గూగుల్ స్కాలర్స్ వెల్లడించిన ర్యాంకుల్లో శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం (ఎస్వీయూ) భౌతికశాస్త్ర విభాగానికి చెందిన ఎనిమిది మంది పరిశోధకులు ప్రపంచ టాప్- 1000 జాబితాలో చోటు సంపాదించారు. అంతర్జాతీయ స్థాయిలో కొనసాగుతున్న పరిశోధనలు, శాస్త్రీయ ప్రచురణలు, పరిశోధనా ఫలితాలకు ఈ గుర్తింపు నిదర్శనమని విభాగాధిపతి ఆచార్య బి.దేవప్రసాద్ రాజు తెలిపారు. సి.కె.జయశంకర్ 13, వి.రాజగోపాల్‌రెడ్డి 52, ఎల్.రామమూర్తి 139, వై.సి.రత్నాకరం 238, కె.టి.రామకృష్ణారెడ్డి 341, బి.దేవప్రసాద్‌రాజు 545, ఒ.ఎం.డి.హుస్సేన్ 578, ఎస్.ఉత్తన్న 713 ర్యాంకు సాధించారు. ఈ సందర్భంగా వర్సిటీ వైస్‌ఛాన్స్‌లర్ ఆచార్య నరసింగరావు, రెక్టార్ చెంద్రాయుడు, రిజిస్ట్రార్ భూపతినాయుడు, ప్రిన్సిపల్ పద్మావతి తదితరులు వారిని అభినందించారు. భవిష్యత్తులోనూ అంతర్జాతీయ స్థాయి పరిశోధనలు కొనసాగించి విశ్వవిద్యాలయానికి మరింత గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.

9వ తేదీ మేళాలో 420 ఉద్యోగాల భర్తీ

తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే: ఎస్వీయూ ఆవరణలోని ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్ (మోడల్ కెరీర్ సెంటర్) కార్యాలయంలో ఈనెల 9వ తేదీన ఉదయం పది గంటలకు ఐదు ప్రముఖ సంస్థలల్లోని 420 నియామకాలకు ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు కార్యాలయ అధికారి శ్రీనివాసులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. పది, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, బీటెక్, ఏదైనా డిగ్రీ విద్యార్థులు హాజరుకావచ్చుని, ధ్రువపత్రాలను వెంట తెచ్చుకోవాలని సూచించారు.

EENADU eClassifieds

JOBS

WANTED Front Office Manager, Accounts Manager, Room Boys, Auto Driver. Hotel Gopi Krishna, Tpt. ✆ 88866 02345, 80999 80999.

హైదరాబాద్ యూనిటీ హోంకేర్‌లో వృద్ధులను /పేషంట్స్‌ను /చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ /నర్సులు కావలెను. Age: 20 to 45. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 20K ✆ 81215 41212.

క్యూరో ష్యూర్ హోమ్‌కేర్, దిల్‌సుఖ్ నగర్. వృద్ధులను చూసుకోవడానికి 24 గం.లు ఉండే కేర్ టేకర్ కావలెను. ఉచిత భోజనం & వసతి. జీతం: 15,000- 30,000 ఇవ్వబడును. ✆ 9666 796641.

తిరుపతిలో Office నందు Job చేయడానికి Ladies కావలెను, No Qualification, రామానుజం సర్కిల్, రేణిగుంట రోడ్డు. ✆ 95023 94725.

నాని(ఆయా): 5నెలల చిన్నపాపను చూసుకుంటూ వంట చేయుటకు అమెరికా (USA) VISA కలిగిన 45-60 సం.ల మహిళ కావలెను. ✆ 80191 88715 (11am-9 pm)

తిరుపతి, చిత్తూరు & అన్నమయ్య జిల్లాల్లో పార్ట్ టైంగా చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం + ఇన్సెంటివ్ కలిపి 20 to 75 వేలు వరకు. నెల టార్గెట్ చేసిన వారిని కంటిన్యూ చేయబడును. ఇంటర్వ్యూ : 9-10-26 (9Am to 9PM) శ్రీ సాయి ఏజెన్సీ, రేణిగుంట రోడ్డు. ✆70367 92979, 73828 74712.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU THE ec WAY CLASSIFIEDS
B/W 5 లైన్ల ప్రకటన రూ. 500/-
Colour 5 లైన్ల ప్రకటన రూ. 600/- మాత్రమే
తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290
మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును